# "నేనే" అనే ప్రతిపాదనలు భూమిమీద కుమారుని యొక్క దైవత్వాన్ని ప్రతిఫలింపజేస్తున్నాయి

క్రీస్తు జీవితానికి సంబంధించిన పలు విషయాలు మరియు క్లెయిమ్స్ తననాటి మత సంబంధమైన వాతావరణం మరియు చారిత్రక రంగాలవల్ల బాగా అర్థం చేసికొన వీలుంటుంది. ఏదియెలాగున్నా, యేసు యొక్కయు, ఆయన పని యొక్కయు సార్వత్రిక ప్రాముఖ్యతలను సాధారణ ఆదర్శములకు స్థలము, సమయము, నాగరికత, మత సంబంధమైన అభిప్రాయము, లేక చరిత్ర అనే వాటికి పరిమితి చేయకూడదు. అయితే, ఆయన వీటన్నిటిని అధిగమించినవాడై, వాటిలో ప్రతి ఒక్క దానికి సరియైన భావాన్ని యిస్తాడు. ఆయన వాటిని అధిగమిస్తాడు ఎందుకంటే, ఆయన కుమారుడైన దేవుడైయున్నాడు. ఆయన దైవ మానవుడుగా వారి మధ్య జీవించి వారికర్థాన్నిచ్చాడు. దేవత్వము, ఆయన మానవత్వము మన ఉనికికే అత్యావశ్యకమైనవి. ఆయన దేవత్వము లేకుంటే మనం సృజించబడి యుండేవారమే కాదు; ఆయన మానవత్వం లేకుండ మనం రక్షించబడియుండేవారమే కాదు.

అందువలన, కపటము లేకుండ తాను దేవుడైయున్నట్టు యేసు బోధించడంలో ఆశ్చర్యం లేదు. క్రొత్త నిబంధన లేఖకులు సహా ఆయన దేవత్వాన్ని నొక్కి పలకడంలో వింత లేదు. ఆయన జీవితానికిని బోధలకును ఈ అంతిమ సత్యం ఆధారంగా లేకుంటే, యేసు కేవలం ఒక గొప్ప తాత్వికుడు, నీతి బోధకుడు, లేక ఉపాధ్యాయుడు అనే వారి కంటె అధికుడై ఉండడు, గనుక పాప మరణ బంధకాలనుండి తప్పింపబడతామనే మన నిరీక్షణ వ్యర్థమైనదియు ఆధారము లేనిదియునైయుండేది. నేరుగా ఈ విషయాన్ని మనం చూద్దాం: యేసు దేవుడైనా అయ్యుండాలి, లేదా కఠినుడైన వంచకుడైనా అయ్యుండాలి. ఈ ప్రశ్నను గూర్చి నిక్కచ్చిగా చెప్పడానికి ఆయన వద్ద ఏముంది?

## ఆయన దేవత్వము స్థాపించబడింది

ఆయన దేవుడని తలంచని అనేకులచేత, యేసు "దేవుని కుమారుడని" పిలువబడ్డాడు. "మెస్సీయా" అనే పదం దానంతట అదే ఆయన దేవుడని సూచించదని మనం ముందుగనే చూచాం. దైవికమైన వ్యక్తియని నమ్మించడానికి ఆయన చేసిన మహత్కార్యాలు మాత్రమే ఒకరిని బలవంత పెట్టవన్న సంగతిని మనం చూచాం. ఆయన దైవత్వాన్ని స్థాపించడానికి

గాను “మనుష్యకుమారుడని” ఆయన తన్ను గూర్చి ఎల్లవేళ్లల వర్ణించినా, అనేకులచేత అది సరిగా గ్రహింపబడలేదన్న సంగతిని గూర్చి కూడా చూచాం. ఏదియెలాగున్నా, తాను దేవుడనడానికి క్రీస్తు చేసిన ప్రత్యేకమైన ప్రతిపాదనలను మనం పరీక్షించలేదు. ఇప్పుడు వాటిని చూద్దాం.

యేసు యూదుడుగా జన్మించాడు. ఆయన ప్రజ్ఞా సామర్థ్యము, పాండిత్యము, జీవితము, కార్యకలాపాలు సన్‌హెడ్రిన్ రబ్బీవంటి నీకొదేము కూడా ఆయనను, “బోధకుడా (రబ్బీ), నీవు దేవునియొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము” అని సంబోధించాడు (యోహాను 3:2ఎ). ప్రభువైన యేసుకు తోరా తెలుసు; పరిశుద్ధ లేఖనాలను ఆయన బాగుగా ఎరుగునన్న విషయం తోరాను ఉపదేశించేవారికి తెలుసు. అందువలన, తన దేవత్వానికి రుజువుగా ఆయన లేఖనాలను ఉపయోగించినప్పుడు, ఆయన సందేశాన్ని వారు అందుకోలేక పోలేదు. ఆయన తీవ్రతను ఎరిగి వారు నివ్వెర పోయారు, కోపంతో మండిపడ్డారు. దేవుడనని ఆయన చెప్పుకున్నట్టు వారెరుగుదురు.

మోషేకు[1] బయలుపరచబడిన దేవుని నామాన్ని యూదులు ఎంత భక్తి గౌరవాలతో జాగ్రత్తపరచారంటే, కనీసం వారు దానిని ఉచ్చరించడానికి కూడా జడిసారు. దీని కొరకైన లేఖన రుజువు క్రీ.పూ. 100 ప్రాంతపు మృత సముద్రపు చర్మపు చుట్టల వద్దకు వెళ్లుతుంది. యెషయా గ్రంథం యొక్క మృత సముద్రపు చుట్టలలో *’adonay* (ప్రభువు) అనే పదాన్ని *Yahweh* (దేవుడు)[2] అనే పదం మీద శాస్త్రులు వ్రాశారు. ఆ విధంగా ఉచ్చరింప శక్యము కాని నామానికి బదులు “ప్రభువు” అని పాఠకులు పలికేవారు. దేవుడు మోషేకు బయలుపరచిన నామము యెహోవా, “ఉన్నవాడు” అనే క్రియావాచకం యొక్క రూపమది. మరో విధంగా చెప్పాలంటే, మోషేకు దేవుడు తన్ను బయలుపరచుకున్నది “నేనే” లేక “నేను ఉందును” (ఏమైయుందునో), ఉన్నవాడు అని.

ఈ నామాన్ని ప్రభువు తనకు వర్తింపజేసికొన్నప్పుడు యూదులకు వచ్చిన కోపాన్ని, రౌద్రాన్ని మనం అర్థం చేసికొనడం కష్టమౌతుంది. “యేసు – అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. కాబట్టి వారు ఆయన మీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి” (యోహాను 8:58, 59ఎ). ఇదే అత్యున్నతమైన నిరూపణ. దీనికి మించి చేయగల క్లెయిమ్ యికను లేదు.

గ్రీకు క్రొత్త నిబంధనలో ప్రతిఫలింపజేసినట్టు *ego eimi* (“నేనే”) అనేది దేవుని సూచించేది మాత్రమే కాదు కాని హెబ్రీలో దేవుడు తనకు తానే మాట్లాడుకున్న దానికి అది తర్జుమాయైయుంది, *‘ani‘ani hu* (“నేనే ఆయనను”) అని నొక్కి చెప్పినట్టుంది (ద్వితీయో. 32:39). ఒత్తి పలకడానికి చెప్పబడిన ప్రతిపాదన అనేదానికంటె మరోవిధంగా కనిపించదు. NIVలోని “నేను సత్యమే చెప్పుచున్నాను” అనేది మూలంలో “ఆమెన్, ఆమెన్,” అని ఉన్న దానిని ట్రెడిషనల్‌గా “వెరిలీ, వెరిలీ” అని (KJV)లోను, “ట్రూలీ, ట్రూలీ” అని (RSV), వగైరాల్లో[3] ఉంది.

ఏదియెలాగున్నా, యూదులు మాత్రం ఆయనను నమ్మలేదు. ఆయన చెప్పుకొన్నది దేవదూషణగా వారు భావించారు. దేవదూషణ రాళ్లతో కొట్టి చంపబడే దోషమైనందున (లేవియ. 24:16), రోమా చట్టం క్రింద అనుమతిలేని అల్లరి మూక యొక్క కార్యంగా

చేయ వారు ప్రయత్నించారు (యోహాను 18:31).

విషయాలన్నీ ఆలోచించి, "నేనే" అనే సూత్రాన్ని ఈ విధంగా మాట్లాడడం తగియున్నట్టు కన్పిస్తుంది: "ఇది యేసు తన్ను గూర్చి తాను బహు ధైర్యంగా చేసిన ప్రతిపాదన. 'నేనే.' నేనెక్కడ ఉందునో అక్కడ దేవుడున్నాడు, అక్కడ దేవుడు నివసిస్తాడు, పిలుస్తాడు, మాట్లాడతాడు, క్రియ జరిగిస్తాడు, నిర్ణయిస్తాడు, ప్రేమిస్తాడు అని దాని భావం. దీనికంటె గంభీరంగా చెప్పడమో లేక భావించడమో ఉండదు."[4]

గూఢమైన ఈ ప్రతిపాదన ప్రాథమికంగా ఒక ఒప్పుకోలు కాదు. అది దానికంటె ఎక్కువైనది. అది దిగ్భ్రమపరచే ఒక ప్రకటన. అది దేవత్వం యొక్క సొంతమైన భాష. (ఉదా. యెషయా 41:4). ఇది మనస్సులో ఉంచుకుంటే, ప్రభువైన యేసు జీవితంలోని అనేక ప్రతిపాదనలు ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగినవై ఉంటాయి. కొన్ని ఉదాహరణలను గమనించు: "జీవాహారమును నేనే," "నేను లోకమునకు వెలుగై యున్నాను," "గొర్రెలు పోవు ద్వారమును నేనే," "నేను గొర్రెల మంచి కాపరిని," "పునరుత్థానమును నేనే," "జీవమును నేనే"; "నేనే మార్గమును," "నేనే సత్యమును" "నేనే నిజమైన ద్రాక్షావల్లిని', (యోహాను 6:35; 8:12; 10:7, 11; 11:25; 14:6; 15:1). ఒకడు తన్ను గూర్చి తాను ఈలాటి ప్రతిపాదనలు ఎలా చేయగలడు? యేసు మతావేశపరుడైనా, పిచ్చివాడైనా అయ్యుండాలి లేదా దేవుడైనా అయ్యుండాలి. ఈ సంగతులను చదివేది ఎవడైనా, వాటిని నమ్మి యేసు మతావేశపరుడని గాని లేక పిచ్చివాడని గాని అన్నట్టయితే, అట్టివాడు యేసును గూర్చి గాక, తన్ను గూర్చియే తాను ఎక్కువగా చెప్పుకొనేవాడైయుంటాడు.

## ఆయన దేవత్వము స్థిరపరచబడింది

"నేనే" అనే ప్రతిపాదనను ఆయన చేసినప్పుడు, యితరులు అసాధారణంగా వ్యవహరించినట్టు యేసు జీవిత గాథ చూపుతోంది. తన్ను అప్పగించినవాడైన ఇస్కరియోతు యూదా సైనికుల గుంపును, యూదా మత నాయకులను యేసును వెదకే పనిలో గెత్సేమనే తోట వద్దకు నడిపించాడు. అక్కడ వారాయనను అతని శిష్యులతో కూడా కనుగొన్నారు. ఎవరిని వెదకుతున్నారు అని యేసు వారినడిగాడు (యోహాను 18:4). "నజరేయుడగు యేసును" అని వారు చెప్పినప్పుడు, *"Ego eimi"* అని జవాబిచ్చాడు ("నేనే" అని తర్జుమా చేయబడింది, "నేనే ఆయనను" అని ఎక్కువ తర్జుమాల్లో ఉంది.) ఆయుధ ధారులైన సైనికుల గుంపును, మతాధికారులును ఆయన కేవలం ఊరూరికి తిరిగే గలిలయనుండి వచ్చిన రబ్బీయైయున్నట్టు యేసు చెప్పిన దానిని బట్టి నిజంగా గ్రహించారా? అలాగైయున్నట్టయితే, వారు వెనుకకు తీసి నేలమీద ఎందుకు పడిపోయారు? (యోహాను 18:2-8). యెరూషలేము మత స్థాపనంచేత తృణీకరింపబడి, హేళన చేయబడే ప్రాంతానికి చెందిన ఆచార సిద్ధము కాని రబ్బీ యొద్ద వారు భయపడి, కీడును కల్పించే దేనినైనా వారు చూచారా? అయ్యుండదు! వారు చూచింది ఉద్రేకం కలిగించే రూపం, మరియు వారు విన్నది దైవికమైన భాష – *"Ego eimi."* ఆయన దానిని రెండుమార్లు చెప్పాడు! "ఆయనను" అనే పదం ఆది భాషలో లేదట. తర్జుమాలో అది చేర్చబడిందట.

పరలోకమందున్న తన తండ్రితో తనకున్న ఏకైక బాంధవ్యాన్ని గూర్చి యూదులైన తన శ్రోతలకు యేసు గత సందర్భాల్లో వివరించాడు. ఆయన పైనుండి వచ్చినవాడని, వారు భూ సంబంధులని ఆయన వక్కాణించాడు. తానెక్కడికి వెళ్లుతున్నాడో వారు అక్కడికి వారి పాపములను బట్టి వెళ్లలేరని ఆయన వారికి తెలియజేశాడు. "నేనే ఆయనననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురు" అని ఆయన వారికి నివారణను తెలిపాడు.[5] యేసు వారి యెదుట దానిని సూటిగా ఉంచాడు. "నేనే" అనే ప్రశ్న కేవలం దైవశాస్త్రానికి సంబంధించిన ఒక శ్రద్ధ కలిగించే అంశంగా ఏ మాత్రం ఉండనేరదు.

నేడు కూడ అది అలా ఉండ వీలుండదు. యేసు "నేనే" అయ్యున్నాడు. ఆయన తండ్రియు "నేనే" అయ్యున్నాడు. ఇది దేవత్వం యొక్క భాషయైయుంది. యేసునందలి విశ్వాసం ఎట్టిదైనా, ఆయన దేవత్వాన్ని ఒప్పుకొననిదైతే, ఆయన వద్దకు మరియు పరలోకమునకు ద్వారం మూసివేయబడును.

దేవుడుగా, తాను మెస్సీయాయైయున్నట్టు యేసు ఐడెంటిఫై చేసికొన్నాడు. దేవుడుగా, యూదులకు రాజుగా ఆయన ఐడెంటిఫై చేసికొన్నాడు. దేవుడుగా, మనుష్యకుమారుడై యున్నట్టు యేసు ఐడెంటిఫై చేసికొన్నాడు. దేవుడుగా, దేవుని కుమారుడుగా యేసు తన్ను తాను ఐడెంటిఫై చేసికొన్నాడు. దేవుడుగా, యేసు పాపులను వెదకి రక్షించడానికి ఈ లోకానికి అవతరించాడు. యేసు నిజంగా కుమారుడైన దేవుడైయున్నాడు.

ఈ గుర్తింపులన్నియు శరీరమనే తెరలో ఆయన ఉంటూ ఉండగనే చేయబడ్డాయి. అవన్నియు జ్ఞానము, శక్తి, మహిమ, మరియు దేవుని కృపయొక్క ప్రదర్శనలైయున్నాయి. ఈ గుర్తింపులన్నియు రుజువుపరచబడి, అధికారపూర్వకమైనవిగా ఆయన పునరుత్థానంచేత చేయబడ్డాయి. ప్రేమ పూర్ణుడును కృపామయుడునైన దేవుని శరీరమనే తెర అటు మరుగు చేసింది, బయలుపరచింది కూడ. యేసు యొక్క మానవత్వాన్ని గురించి తరువాత మనం చదివేటప్పుడు, శరీరమనే ఆ తెరను పరీక్షించుదాం.

---

సూచనలు

[1]నిర్గమ. 3:13–15; 6:2, 3. [2]Miller Burrows, ed., *The Dead Sea Scrolls of St. Mark's Monastery*, vol. 1, "The Isaiah Manuscript and the Habakkuk Commentary" (New Haven: The American Schools of Oriental Research, 1950), Plate 22, line 20; Isaiah 28:16; etc. [3]యోహాను 8:58ను NIV, RSV, KJV, NEB, మరియు JBలో చూడు "సువార్తలలో అది (ఆమెన్, ఆమెన్) కేవలం యేసుచేతనే వినియోగింపబడింది, మరియు ప్రాముఖ్యమైన ప్రతిపాదనలకు ముందుగా తగిలింపబడిన పదంగా ఎల్లప్పుడును వాడబడింది. పవిత్రమైన, సత్యమైన వాటిని గుర్తించడానికే అన్నట్టుంది. ఒకని సొంతమాటలకు ఆమెన్ అనేదాన్ని పరిచయం చేయడానికి యేసుయొక్క ఉపయోగమైయున్నట్టు కన్పిస్తాయి, ఏ యూదుడు దీన్ని చేర్చినట్టు లేదు (Leon Morris, *The Gospel According to John*, The New International Commentary on the New Testament, gen. ed. F. F. Bruce [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971], 169). [4]E. Stauffer, *Jesus and His*

*Story* (London: n.p., 1960), as quoted in Morris, 159. [5]యోహాను 8:21-34; New American Bible. Cf. యోహాను 8:27, 28; New American Bible and NASB.